


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:32 ఎడిటర్: రాపోలు లింగస్వామి 02-10-2026 శుక్రవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

# తెలంగాణ కేబినెట్ కీలక భేటీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ భేటీలో ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పలు అంశాలతో పాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలపై చర్చించే అవకాశం ఉంది. ఉద్యోగులు,పెన్షనర్లకు రెండు డీఏలు మంజూరు చేసే అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.రెండు డీఏలకు సంబంధించిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి. పీఆర్సీ నివేదిక,ఉద్యోగ సంఘాలు పెండింగ్‌లో పెట్టిన డిమాండ్లు,ఉద్యోగుల సమస్యలపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు,ఇతర ఆర్థిక అంశాలపైనా చర్చించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ మెట్రోకు సంబంధించిన అంశాలు,మెట్రో ఫేజ్-2 విస్తరణపై కూడా కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. రెవెన్యూ అంశాలు, 22-ఏ భూములు, నీటిపారుదల, తాగునీరు తదితర అంశాలు కూడా సమావేశం అజెండాలో ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఉద్యోగుల డీఏలు,పీఆర్సీతో పాటు పలు కీలక అంశాలపై నేటి కేబినెట్ భేటీలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## భారీ బహిరంగ సభ

**4వ తేదీన శంషాబాద్‌లో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో సభ**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ వెల్లడి**

జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లగూడ రోడ్డులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, గ్రామ



సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఓబీసీ కులాల జనాభా గణన ద్వారా వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన విధానాల రూపకల్పనలో ఈ గణనకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు..

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్..

మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా: నారపల్లిలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్




ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి జాదవ్ సాయి తేజ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. విద్యార్థి మృతి ఘటనపై నివేదిక పంపకపోవడాన్ని ప్రశ్నిస్తూ తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆమెకు నోటీసు జారీ చేసింది. అక్టోబర్ 28న ఢిల్లీలోని మానవ్ అధికార్ భవన్‌లో కమిషన్ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపింది. కాగా, సాయి తేజ మృతిపై ఎన్‌హెచ్‌ఆర్‌సీని న్యాయశాస్త్ర విద్యార్థి సభావట్ కల్యాణ్ ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తీవ్రంగా ర్యాగింగ్ చేసి వేధింపులకు గురిచేశారని కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన సాయి తేజ సెల్ఫీ వీడియోను కూడా కమిషన్‌కు అందించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని ఫిర్యాదుదారు కమిషన్‌ని కోరారు. సాయి తేజ మృతి ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థల్లో యాంటీ-ర్యాగింగ్ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభమైన సి ఎం ఆర్ షాపింగ్ మాల్

**నూతన షోరూమ్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి**

**చీరల కలెక్షన్లు ఎంతో ఆకట్టుకున్నాయి.. సీఎంఆర్ లో క్రమం తప్పకుండా షాపింగ్ చేస్తా**

**ప్రారంభోత్సవ కానుకగా ప్రింటెడ్ క్రేప్ సారీ రూ.89కే.. అన్ని కేటగిరీల్లోనూ ప్రత్యేక ఆఫర్లు**

జ్యోతి ప్రభంజనం, రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 1: నాణ్యత, విస్తృతమైన కలెక్షన్లు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యమిస్తూ వస్త్ర రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీఎంఆర్ షాపింగ్ మాల్ మరో నూతన షోరూమ్‌ను హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో గురువారం ఘనంగా ప్రారంభించింది. నూతన షోరూమ్ ప్రారంభంతో వనస్థలిపురం, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు కుటుంబ సమేతంగా షాపింగ్ చేసుకునేలా విస్తృతమైన వస్త్ర, ఫ్యాషన్ కలెక్షన్లు అందుబాటులోకి వచ్చాయి. సీఎంఆర్ షాపింగ్ మాల్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను లాంఛనంగా



ప్రారంభించారు. ఆమె రాకతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సినీ నటి మీనాక్షి చౌదరిని చూసేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్ చైర్మన్ మావూరి వెంకట రమణ, డైరెక్టర్ మావూరి బాలాజీ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీ, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, ల్యాండ్‌గార్డ్, మాజీ కౌన్సిలర్, యాదగిరిగుట్ట బోర్డు మెంబర్ పి. ఈశ్వరమ్మ యాదవ్, షోరూమ్ యజమాని పి. కృష్ణ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎంఆర్ చీరల కలెక్షన్లు నచ్చాయి×షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ సీఎంఆర్ షాపింగ్ మాల్‌లోని చీరల కలెక్షన్లు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. తాను కూడా క్రమం తప్పకుండా సీఎంఆర్‌లో షాపింగ్ చేస్తుంటానని వెల్లడించారు. విభిన్న డిజైన్లు, ఆకర్షణీయమైన కలెక్షన్లు ఉండటం తనకు ఎంతో నచ్చుతుందని



పేర్కొన్నారు. వనస్థలిపురం ప్రజలకు తనపై ఎంతో అభిమానం ఉందని, అదే విధంగా తనకూ ఇక్కడి ప్రజలంటే ఎంతో ఇష్టమని మీనాక్షి చౌదరి తెలిపారు. స్థానిక ప్రజలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వేదికపై ఉత్సాహంగా మాట్లాడారు. అనంతరం వేదికపైనే పాటలకు నృత్యం చేస్తూ ప్రేక్షకులను అలరించారు. దీంతో ప్రారంభోత్సవ వేడుకలో సందడి మరింత పెరిగింది. తొలి కొనుగోలుదారుగా పి. కృష్ణ యాదవ్నూతన షోరూమ్ ప్రారంభోత్సవంలో తొలి కొనుగోలుదారుగా పి. కృష్ణ యాదవ్ నిలిచారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన షాపింగ్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒకే చోట అన్ని రకాల వస్త్రాల కలెక్షన్లువనస్థలిపురంలో నూతనంగా ప్రారంభమైన సీఎంఆర్



షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన విభిన్న రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా చీరలు, సంప్రదాయ దుస్తులు, మహిళల ఫ్యాషన్ వేర్, పురుషుల దుస్తులు, చిన్నారుల వస్త్రాలతో పాటు వివిధ రకాల ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ కలెక్షన్లను అందుబాటులో ఉంచారు. కుటుంబంలోని అన్ని వయసుల వారికి అవసరమైన వస్త్రాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే విధంగా షోరూమ్‌ను తీర్చిదిద్దారు. విభిన్న అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ, ఆధునిక డిజైన్లలో కలెక్షన్లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన ధరలుఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకట రమణ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంతో పాటు ఆకర్షణీయమైన ధరలను అందుబాటులో



ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వినియోగదారుడికి షాపింగ్ ఒక మధురమైన అనుభూతిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వినియోగదారుల ఆదరణ, నమ్మకంతో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ప్రారంభోత్సవ కానుకగా రూ. 89కే ప్రింటెడ్ క్రేప్ సారీవనస్థలిపురం నూతన షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రింటెడ్ క్రేప్ సారీ కేవలం రూ. 89కే అందిస్తున్నట్లు సీఎంఆర్ యాజమాన్యం వెల్లడించింది. దీంతో పాటు అన్ని కేటగిరీల్లోనూ మరెన్నో ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన ధరలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది. వనస్థలిపురంలో కొత్త షాపింగ్ గమ్యస్థానంవనస్థలిపురంలో నేటి నుంచి అందుబాటులోకి వచ్చిన సీఎంఆర్ షాపింగ్ మాల్ స్థానిక ప్రజలకు నూతన షాపింగ్ గమ్యస్థానంగా నిలవనుంది. విస్తృతమైన వస్త్ర కలెక్షన్లు, కుటుంబ సభ్యులందరికీ అవసరమైన దుస్తులు, ప్రత్యేక ఆఫర్లు ఒకే చోట అందుబాటులో ఉండటంతో వనస్థలిపురం, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. నూతన షోరూమ్‌ను ప్రజలు సందర్శించి, అందుబాటులో ఉన్న విస్తృతమైన కలెక్షన్లను పరిశీలించి, ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం ఆహ్వానించింది.

# సంపాదకీయం

## అంబేద్కర్ ఆశయ సాధకుడు కేసీఆర్

భారతదేశ సామాజిక చరిత్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ఒక మహత్తరమైన అధ్యాయం. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులు అనే విలువల కోసం ఆయన జీవితాంతం పోరాడారు. పేదరికం, అంటరానితనంతో బలైపోతున్న దళిత సామాజిక వర్గాల కోసం సంస్కరణపూర్వక సంక్షేమ విధానాలకు, స్వాభిమాన ఆర్థిక సాధికారతకు మార్గాన్ని నిర్మించారు. అణగారిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కల్పించాలన్న అంబేద్కర్ ఆలోచనలోనను ఆచరణలో అమలు పరిచిన రాజనీతిజ్ఞుడు,పరిపాలనా దక్షుడు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్. దళితుల అభ్యున్నతికి, సామాజికార్థిక పరివర్తనకు ఆయన మారుపేరుగా నిలిచారు. అంబేద్కర్ ఆశయ సాధకుడు కేసీఆర్ అని దళిత జాతి గర్వంగా చెప్పుకుంటున్నది. కాంగ్రెస్ పాలనలో దళితులకు జరుగుతున్న దగా, అంబేద్కర్‌ను గౌరవించని పాలకులను చూసి తెలంగాణ సమాజం తల్లడిల్లుతున్నది. తెలంగాణ రాజకీయ చరిత్రలో ప్రత్యేక రాష్ట్ర సాధన అనేది సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రత్యేక అధ్యాయం. మహత్తర పోరాటాన్ని నడిపించిన నాయకుడు కేసీఆర్. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ద్వారా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని, శాంతియుత మార్గంలోనే స్వరాష్ట్రాన్ని సాధించుకోవాలని విశ్వసించారు. ప్రజలకు మార్గదర్శనం చేశారు. రాష్ట్ర సాధన తర్వాత తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారు. స్వచ్ఛమైన పాలనను అందించారు. సబ్బండ జాతులను కడుపులో పెట్టుకుని దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపారు. కానీ, అబద్ధాలను ప్రచారం చేయడంలో ఆరితేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై అనేక తప్పుడు ఆరోపణలు చేసింది. ప్రజలను మభ్యపెట్టింది. అసత్యాల పునాదులపై అధికారంలోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించింది. నమ్మించి, నయవంచనకు గురిచేసే అబద్ధపు వాగ్దానాలను డిక్లరేషన్‌లో పేర్కొని దళితులను నిండా ముంచింది. దళితులకు ద్రోహం–చేవెళ్ల డిక్లరేషన్ 2023ఎన్నికలకు ముందు చేవెళ్లలో కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో అనేక కీలక హామీలు ఇచ్చింది. ఎస్సీల రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18శాతానికి,ఎస్టీల రిజర్వేషన్లను 10శాతం నుంచి 12 శాతానికి పెంచుతామని నమ్మబలికింది. దళిత,గిరిజన కుటుంబాల సాధికారతకోసం ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామని,భూమిలేని కుటుంబాలకు భూమి,ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు, గురుకులాల విస్తరణ, ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు వంటి ఎన్నో హామీలను కాంగ్రెస్ ప్రకటించింది. అధికారంలోకి వచ్చి మూడేండ్లు కావొస్తున్నా హామీలు అమలు నోచుకోలేదు. వీటి గురించి ప్రజలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. చేవెళ్ల డిక్లరేషన్‌లో భూమిలేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు భూమిఅందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షల సహాయం అందిస్తామని కూడా ప్రకటించింది. ఎస్సీలలోని మాల, మాదిగ వాటి ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం విద్యాజ్యోతుల పథకం కింద ఆర్థిక సహాయాన్ని కూడా ప్రకటించింది. కానీ, ఇప్పటివరకు రూపాయి కూడా అందించలేదు. కార్పొరేషన్లు ఏర్పాటు చేయకపోగా, దళితులను చిన్నచూపు చూస్తున్నారు. 2014లో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉండాలనే సదుద్దేశంతో, దళిత వర్గాలను సముచితంగా ప్రోత్సహించారు. అంతేకాకుండా, రాజకీయంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు, కాంట్రాక్టులపాటు అనేక సందర్భాలలోదళితులకు రిజర్వేషన్లు కల్పించి,వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. అలాగే, గ్రామ స్థాయిలో కూడా దళితులకు రాజకీయంగా చాలా అవకాశాలు కల్పించారు. సమాజ అంచులకు నెట్టివేయబడ్డ సమూహాలకు చెందిన ప్రజల రాజకీయ ఎదుగుదలను ప్రోత్సహించిన మహానేత కేసీఆర్. దళితుల సాధికారతకు 'దళితబంధు'అంబేద్కర్ దృష్టిలో సామాజిక విముక్తికి ఆర్థిక స్వావలంబన కూడా కీలకమైన అంశం. ఈ నేపథ్యంలో దళిత కుటుంబాలకు కేవలం సంక్షేమ ద్వారా సాయం మాత్రమే కాకుండా ఆదాయ వనరులు ఏర్పరచుకోవడానికి కేసీఆర్ అవకాశం కల్పించారు. దళితుల భాగస్వామ్యం లేనిది నిజమైన అభివృద్ధి కాదనే అభిప్రాయంలో నుంచి ఏర్పడ్డదే 'దళితబంధు'. ఇంతటి మహత్తర సంస్కరణాత్మక పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారు. దళిత కుటుంబాలు ఆర్థిక సాధికారత సాధించాలనే సదుద్దేశంతో అర్హత కలిగిన కుటుంబాలు ఆదాయాన్ని సృష్టించుకునే విధంగా రూ.10 లక్షల గ్రాంట్‌ను అందించే విధానాన్ని ప్రవేశపెట్టారు. దశలవారీగా అర్హులందరికీ వర్తింపచేసేలా పథకాన్ని రూపొందించారు. అంతేకాకుండా అనుకోని కారణాలతో వ్యాపారం దెబ్బతింటే దానికి ఇన్సూరెన్స్‌ను కూడా పథకంలో భాగం చేశారు. ఇంతటి నిబద్ధత కలిగిన నిజమైన దళితబంధువు కేసీఆర్. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం విగ్రహాలు ఒక తరం నుంచి మరో తరానికి మహనీయుల ఆలోచనలను మోసుకెళ్తాయి. అనేక సమూహాలు ధైర్యంగా నిలిచే విధంగా తోడ్పడుతాయి. ఇంతటి నేపథ్యాన్ని ప్రజలవైపు నుంచి ఆలోచించారు గనుకనే హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. తెలంగాణలో అంబేద్కర్ స్మృతికి ఎన్నో విధాలుగా ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణ సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత పేరును పెట్టడం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం.

## రోడమెస్త్రీ నగర్ 279వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా నేమూరి నరేష్ గౌడ్

### నూతన అధ్యక్షుడికి శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయ కమిటీ సభ్యుల శుభాకాంక్షలు

జ్యోతి ప్రభంజనం, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01:రోడమెస్త్రీ నగర్ 279వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా నేమూరి నరేష్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్‌లోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేమూరి నరేష్ గౌడ్ నాయకత్వంలో డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని కోరారు. నరేష్ గౌడ్‌కు నూతన బాధ్యతలు దక్కడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ ప్రస్థానం విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నేమూరి సతీష్ గౌడ్, అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లారెడ్డి,



ఉపాధ్యక్షులు మరియాల మహేష్, అరాస్ మహేష్, బద్రి వెంకట రమణయ్య, కోశాధికారి సిద్ధం సంతోష్, సలహాదారులు ఉల్లెంగుల బ్రహ్మచారి, సురిగి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి మోడల్ స్కూల్‌లో ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవం

### చైర్మన్‌గా దేవరపల్లి నారాయణ, వైస్ చైర్మన్‌గా గజ్జల అశ్విని ఎన్నిక



కనిగిరి, జ్యోతి ప్రభంజనం, అక్టోబర్ 01:కనిగిరి మోడల్ స్కూల్‌లో పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యా కమిటీ సభ్యులందరూ కలిసి చైర్మన్‌గా దేవరపల్లి నారాయణను, వైస్ చైర్మన్‌గా గజ్జల అశ్వినిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాల కల్పనకు నూతన కమిటీ కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఓబీసీ సింహగర్జన సన్నాహక సమావేశం విజయవంతం కావాలి

### : రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

జ్యోతి ప్రభంజనం, హైదరాబాద్,రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యం సంక్షేమమే ధ్యేయంగా ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఓబీసీ సింహగర్జన కార్యక్రమ సన్నాహక సమావేశం రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించడం జరిగింది. ×టీపీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు వి. హనుమంత్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సన్నాహక సమావేశంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత





నర్సింహారెడ్డి ప్రత్యేకంగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 4న తలపెట్టిన 'ఓబీసీ సింహగర్జన' సభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా నుండి ఓబీసీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా, వారికి తగిన రాజకీయ మరియు సామాజిక అవకాశాలు దక్కేలా ఈ గర్జన వేదికగా గట్టి సందేశం ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, చైర్మన్ అజయ్, వైస్ చైర్మన్ బంగారి బాబు, నియోజకవర్గ ఇంచార్జీలు భీం భరత్, జగదీశ్వర్ గౌడ్, ముద్దగౌని వేణు గౌడ్, ఓబీసీ కన్వీనర్లు డా.ధనలక్ష్మి, డా.వెంకటేష్ పీసీసీ మెంబెర్స్ అయిల్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తకూర్మ శివ కుమార్, నాయకులు, ఓబీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం

జ్యోతి ప్రభంజనం,అక్టోబర్ 1 ప్రతి నిది,సిద్దిపేట,సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని చిట్టాపూర్ గ్రామంలో



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ పంపిణి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా శంకర్ ఏఎంసీ చైర్మన్ సంయుక్త శ్రీధర్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరి కమలాకర్, సీనియర్ నాయకులు ప్రతాప్ మాజీ సర్పంచ్ బోయిని పరశురాములు చిట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి బాల్ నర్సింలు ఏఎంసీ డైరెక్టర్ నగరం లక్ష్మీ నర్సవ్వ నారగౌడ్ గ్రామ మాజీ అధ్యక్షులు తీగల స్వామి గౌడ్ గ్రామ ఫిషర్మెన్ అధ్యక్షులు జంగి బిక్షపతి నాయకులు సిద్ధిని రాజ మల్లయ్య రెడ్డి రవి గ్రామ ప్రజలు గాజులు నరేందర్ సిద్ధమైన బాబు ఎలా గారి ఎల్లా గౌడ్ ర్యాకం రామచంద్రం కాలేరు బాలరాజ్ మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన మహానేత దామన్న

### : కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్యాపేట, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, అక్టోబర్ 01:దివంగత నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సూర్యాపేట 47వ వార్డు 60 ఫీట్ల రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన దామన్న సేవలు చిరస్మరణీయమని అన్నారు. దామోదర్ రెడ్డి ఆశయాలను నేటి తరం నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలతో దామన్నకు ఉన్న



అనుబంధం, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొప్పుల వేణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

## కాచిగూడ ఇన్‌స్పెక్టర్‌ను సత్కరించిన ఎమ్మార్పీఎస్

కాచిగూడ జ్యోతి ప్రభంజనం: నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ గోల్నాక డివిజన్ కమిటీ సభ్యులు గురువారం కాచిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ బాధ్యులు



ఎడవల్లి యాదయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడిపెల్లి రఘు మాదిగ, గోల్నాక విభాగ బాధ్యులు బొజ్జ రాజు మాదిగ, నల్లకుంట విభాగ అధ్యక్షుడు రమేష్ (ఫిలిప్స్) మాదిగ, గోల్నాక డివిజన్ అధ్యక్షుడు సుక్క ఆకాశ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు జి. శ్రవణ్ కుమార్ మాదిగ, కె.జాన్సన్ మాదిగ, నాయకులు ఎం. రోహిత్ మాదిగ, సుక్క సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ పరిచయ కార్యక్రమంలో భాగంగా ఇన్‌స్పెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చండూరులో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించిన చైర్మన్



చండూరు,జ్యోతి ప్రభంజనం:చండూర్ మున్సిపాలిటీలో అలిమ్కో? హైదరాబాద్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని గురువారం చండూరులో నిర్వహించారు. కస్తాల రోడ్డులోని భారతి చంద్ర గార్డెన్లో జరిగిన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్చైర్లు, శ్రవణ యంత్రాలు, చంక కర్రలు, బ్రెయిలీ కిట్లు, స్మార్ట్ కేన్లు తదితర ఉపకరణాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. దివ్యాంగులకు అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడే సహాయక ఉపకరణాలు అందించేందుకు ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# బిఎల్ఓలే ఓటర్ల ఇంటింటికి వెళ్లి ధ్రువపత్రాలు పరిశీలించాలి

నల్గొండ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సంబంధించి బిఎల్‌వోలే ఓటర్ల ఇంటింటికి వెళ్లి దృవాత్రాలను పరిశీలిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై, అలాగే గ్రాడ్యుయేట్



ఎం ఎల్ సి ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్గొండ జిల్లాలో ఎస్ఐఆర్‌కు సంబంధించి 100శాతం నోటీసులు జారీ చేశామని, బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సరియైన డాక్యుమెంట్స్ ద్వారా విచారించటం జరుగుతున్నదని,ఫారం -6 దరఖాస్తులు ఇప్పటివరకు 4300 పరిశీలించామని జిల్లా కలెక్టర్ వివరించారు. నల్గొండ -వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి స్థానానికి సంబంధించి రూల్ 31(బి ) ప్రకారం నోటిస్ పబ్లిస్ చేయటం జరిగిందని, ఇప్పటి వరకు ఫారం -18 ద్వారా 42,972 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరితగతిన క్షేత్రస్థాయి పరిశీలన చేసి వేగంగా పూర్తి చేస్తామని వివరించారు.ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, గతంలో 605 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ప్రస్తుతం 644 పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వివరించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సర్ లో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బి ఎల్ ఓ లే క్షేత్ర స్థాయి లో ఇంటింటికి వెళ్లి విచారించాలని, వృద్ధులకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఫారం -6 లకు కచ్చితంగా డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం -6,7,8 లకు సంబందించిన వివరాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయాలనీ సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ మరల కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, 31-10-2023 నాటికి డిగ్రీ పూర్తి అయిన వారు మాత్రమే అర్హులని, ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన జ్యూరిడిక్షన్ పరిధిలో నివాసం ఉండి ఓటు హక్కు కలిగి ఉండాలని,గ్రాడ్యుయేట్ మెమో మీద తప్పనిసరిగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో (రెవిన్యూ) అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ ,ఆర్ డి ఓ ఆశోక్ తదితరులు హాజరయ్యారు.

# సైబర్ నేరాలపై అవగాహన ఫ్లాష్ వాక్

## విద్యార్థులు, యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నల్గొండ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ



అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ లావాదేవీల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేసి బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు, డబ్బును కాజేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సైబర్ మోసాల కారణంగా ప్రతి సంవత్సరం సుమారు రూ.1,800 కోట్ల మేర నష్టం జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు,కక్యూ ఆర్ కోడ్/ యూపీఐ మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, ఓటిపి /పిన్ దొంగతనం, నకిలీ ఉద్యోగ అవకాశాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎవరైనా ఫోన్ చేసి పోలీసు అధికారి, ప్రభుత్వ అధికారి, బ్యాంకు అధికారి లేదా ఇతర సంస్థల ప్రతినిధులమని చెప్పి బెదిరించినా, వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలు అడిగినా నమ్మవద్దని ఎస్పీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి, ఏటీఎం, పిన్, యూపీఐ పిన్ పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దన్నారు.అలాగే గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద ఏపీకెలను డౌన్‌లోడ్ చేయడం, తెలియని క్యూ ఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం చేయవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, బహుమతులు, రుణాల పేరుతో వచ్చే ప్రకటనలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు.ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా “ (ఆగండి ? ఆలోచించండి ? నిర్ధారించుకోండి) అనే విధానాన్ని పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కాల్, మెసేజ్ లేదా ఆన్‌లైన్ లావాదేవీ ఎదురైనప్పుడు తొందరపడి స్పందించకుండా ముందుగా వివరాలను ధృవీకరించుకోవాలని అన్నారు.సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.విద్యార్థులు, యువత సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకొని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ గారు కోరారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ ఫ్లాష్ వాక్ ద్వారా విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ “అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ” అనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బి సీఐ నాగరాజు,2 టౌన్ సీఐ ఆది రెడ్డి,ఎస్. ఐ సైదా బాబు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణములో కుటుంబాల ఎదుగుదలలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిది

### నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి.జిల్లా అదనపు కలెక్టర్.

నల్గొండ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్లో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళా శిశు,వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారం భించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ.సమాజ నిర్మాణంలో,కుటుంబాలఎదుగుదలలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.వయసు పైబడిన వారిని భారంగా భావించకుండా,వారి అనుభవాలను నేటి తరం మార్గదర్శ కంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ చట్టం వయోవృద్ధుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన “తల్లిదండ్రుల మరియు సీనియర్ సిటిజన్ల పోషణ, సంరక్షణ చట్టం”2007 పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పేర్కొన్నారు.వృద్ధులను నిర్లక్ష్యం చేసే వారిపైచట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వయోవృద్ధుల కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలు తమ ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వృద్ధాప్య పింఛన్లు,ఆసరా పథకాలు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.ప్రతి కుటుంబంలో వృద్ధులకు ప్రేమ, ఆదరణ, మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హిమబిందు మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం కోర్టులో ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క వయవృద్ధులు ఆ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శశి కుమార్, పర్యవేక్షకులు నాగరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్,సుదర్శన్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వయోవృద్ధుల సంరక్షణ కేంద్రం కోఆర్డినేటర్ నవీన్, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

# బాలలు నేరాల బాట పట్టకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

నల్గొండ బాలల రక్షణ, చెడు వ్యసనాల నివారణ, బాల నేరాల నియంత్రణపై సమగ్ర కార్యాచరణ అవసరం..జిల్లా కలెక్టర్,జిల్లా




ఎస్పి బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్,చంద్రశేఖర్ ఐఏఎస్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. బాలల రక్షణ,బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణ, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థకి సంబందించిన వివిధ శాఖలతో నిర్వ హించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాల కు పాల్పడటానికి గల కారణాలు,చెడు వ్యసనాలకు అలవాటు పడటానికి దారితీస్తున్న పరిస్థితులు, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య,ఆరోగ్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం,కౌన్సెలింగ్ నిర్వహించడం,అవసరమైన వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా బాలలను నేరాల నుంచి దూరంగా ఉంచవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కొంతమంది పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలు సహా వివిధ నేరాల్లో పాల్గొంటున్నట్లు సమావేశంలో ప్రస్తావించారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు నేరాల వైపు మళ్లడానికి గల సామాజిక, కుటుంబ, ఆర్థిక, మానసిక కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉందని వివరించారు.తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల సులభ లభ్యత, పాఠశాలలకు దూరమవడం వంటి అంశాలు పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.ముఖ్య అతిథి డాక్టర్. ఇసిడోర్ ఫిలిప్స్, (టెక్నికల్ అడ్వైసర్, చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్, యూనిసెఫ్ మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలను హానికరమైన, ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి రక్షించడం హింస,దోపిడీ, బాల కార్మికత్వం,చెడు వ్యసనాలు,నేర ప్రవృత్తులు మరియు ఇతర ప్రమాదాల నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు మరియు సమాజం సమష్టిగా బాధ్యత తీసుకోవాలి.పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి,వారి హక్కులను పరిరక్షించడంతో పాటు సరైన మార్గనిర్దేశం అందించాలని అన్నారు.పిల్లలు నేరాలకు



పాల్పడినప్పుడు కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా,వారి వయస్సు, కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి,సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని చట్టబద్ధమైన బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని అన్నారు. బాలలు తిరిగి నేరాల బాట పట్టకుండా విద్య,నైపుణ్యాభివృద్ధి,కుటుంబ సహకారం,కౌన్సెలింగ్ ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా చేయడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్. ఇసిడోర్ ఫిలిప్స్, (టెక్నికల్ అడ్వైసర్, చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్, యూనిసెఫ్),అడిషనల్ ఎస్పీ రమేష్,జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి,డిఎస్పీలు శివరాం రెడ్డి,రవి,శ్రీనివాస్ రావు,విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ,యూత్ అండ్ స్పోర్ట్స్, పంచాయతీరాజ్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొని బాలల రక్షణ,బాల నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# ప్రతి నీటి చుక్కా భవిష్యత్తుకు బాట.

### :జల సంరక్షణపై కోదాడలో విద్యార్థుల అవగాహన ర్యాలీ.
### :నీటి పొదుపు, పునర్వినియోగానికి పిలుపు.

కోదాడ, అక్టోబర్ 01 : జల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు నీటి వృథాను అరికట్టాలనే సందేశంతో కోదాడ పట్టణంలో గురువారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యంగ్ ఎర్త్ లీడర్స్ శివ, చెంచులక్ష్మి, నాగేందర్, కుమార్, అభిరాం, నేహా, వీర కుమారి, శ్యామ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదేశానుసారం భారీ పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జల సంరక్షణ మన భవిష్యత్తు రక్షణ, ట్యాప్ కట్టేద్దాం, నీటిని వృథా చేయవద్దు, నీటిని మళ్లీ వాడదాం వంటి నినాదాలతో విద్యార్థులు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి చుక్క నీటిని పొదుపుగా వినియోగించాలని, అవసరానికి మించి నీటిని వృథా చేయకూడదని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలని విద్యార్థులు సూచించారు. ఇళ్లలో, పాఠశాలల్లో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు సాధ్యమైన చోట నీటిని పునర్వినియోగించుకోవాలని వివరించారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించుకోవచ్చని తెలిపారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చేయాలంటే ప్రస్తుత తరమే బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల సంరక్షణ,




ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకం, జీవ వైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఎల్ప్ కార్యక్రమాల ద్వారా చర్యలు చేపడుతున్నట్లు సీనియర్ ఉపాధ్యాయులు, మెంటర్ టీచర్ బడుగుల సైదులు తెలిపారు. విద్యార్థుల చేతుల్లో అవగాహన నినాదాలు, ప్లకార్డులు దర్శనమివ్వగా.. ర్యాలీ ఆద్యంతం పర్యావరణ పరిరక్షణ సందేశాలతో కోదాడ పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో వి శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు డి లింగయ్య, ఎం వీర బ్రహ్మాచారి, ఎస్ కె కాజా మియా, మనోహర్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన ఫెర్టిలిటీ, ల్యాపరోస్కోపీ వైద్య సేవలు

### డాక్టర్ లలిత హట్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు



జ్యోతి ప్రభంజనం,సంగారెడ్డి, అక్టోబర్ 01: మహిళల ఆరోగ్యం, ఫెర్టిలిటీ, ల్యాపరోస్కోపీ సంబంధిత వైద్య సేవలను అందించేందుకు సంగారెడ్డి జిల్లాలో డాక్టర్ లలిత హట్కర్ ఆధ్వర్యంలో డాక్టర్ లలిత ఫెర్టిలిటీ అండ్ ల్యాపరోస్కోపిక్ సెంటర్ సేవలు అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ లలిత హట్కర్ ఎంబీబీఎస్, ఎంఎస్అర్హతలతో పాటు ఎండోస్కోపీ, ఇన్‌ఫెర్టిలిటీలో ఐసీఓజీ సర్టిఫైడ్ కోర్సు, జర్మనీలో డిప్లొమా ఇన్ ఎంఐఎస్, దుబాయ్‌లో ఎంఆర్ఎం వంటి ప్రత్యేక శిక్షణలు పొందినట్లు సంస్థ వివరించింది.ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ల్యాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ అబ్స్టెట్రీషియన్ అండ్ గైనకాలజిస్ట్‌గా వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంది.కేంద్రంలో ఫెర్టిలిటీ చికిత్స, ఐవీఎఫ్ కౌన్సెలింగ్, ల్యాపరోస్కోపిక్ సర్జరీ (ఎంఐఎస్), ఎండోస్కోపిక్ సర్జరీ, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, ప్రసూతి సేవలు, మహిళల ఆరోగ్యం, గైనకాలజీకి సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.అపాయింట్ మెంట్ల కోసం: సంగారెడ్డి బైపాస్ రోడ్ 87900 33555।90699 73973అలాగే శంకర్‌పల్లి క్లినిక్‌లో డిస్కౌంట్ మార్ట్ సమీపంలోనూ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.94900 79179మహిళల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలకు నిపుణుల వైద్య సలహాలతో పాటు ఫెర్టిలిటీ, ల్యాపరోస్కోపీ సేవలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# తప్పుడు ప్రచారంతో గ్రామ అభివృద్ధికి ఆటంకం

### 15వ ఆర్థిక సంఘం నిధుల్లో దుర్వినియోగం జరగలేదు : సర్పంచ్ ఆంగోతు సీతారాం నాయక్

మద్రిగూడ, జ్యోతి ప్రభంజనం,అక్టోబర్ 1: కొండూరు గ్రామపంచాయతీకి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని సర్పంచ్ ఆంగోతు సీతారాం నాయక్ స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన ప్రతి పనికి మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ) ఆధారంగానే నిధులు వినియోగించినట్లు తెలిపారు.గతంలో పనిచేసిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వార్డు సభ్యుల సమక్షంలో అవసరమైన చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లింపులు చేయడంతో పాటు గ్రామంలో నీటి సదుపాయాల కల్పనకు కూడా నిధులను వినియోగించినట్లు సర్పంచ్ వివరించారు.కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తనపై అసత్య ప్రచారం చేస్తూ, సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామంలో కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినందుకు కూడా తనను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఎవరైనా ఆరోపణలు చేస్తే బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సీతారాం నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకు



అతీతంగా ఎవరినైనా కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.తనపై తప్పుడు ప్రచారం చేస్తూ గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సంబంధిత ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి, చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేస్తానని సర్పంచ్ హెచ్చరించారు.

# అల్లి కనకమ్మ మరణం తీరని లోటు

### – ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అల్లి కనకమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. మాజీ సింగరేణి ఉద్యోగి సింగర్ అల్లి శంకర్ తల్లి అల్లి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని గురువారం మద్దెల శివకుమార్ సందర్శించి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. అల్లి కనకమ్మ తన బిడ్డలను ఎంతో ప్రేమగా పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు అపరబాలు అల్లి శంకర్, అల్లి శకుంతల, ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణ స్వామి, జ్యోతి రేణుక, కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, ప్రముఖ కీబోర్డు ప్లేయర్ సిహెచ్ జాన్ రత్నం, సింగరేణి సేవా సమితి నాయకురాలు మునిల, వర్తమాన సినీ సంగీత దర్శకులు సలవాది విజయ్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, జిల్లా అధ్యక్షులు మచ్చా పృథ్వీరాజ్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్, ఆర్గనైజర్ రాజేశ్వరరావు, క్రీస్తు సువార్తికులు బ్రదర్ కేదాసి పీటర్ బాబు,



డానియల్ ప్రసాద్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబి శౌరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ అమృతపల్లి కోటేశ్వరరావు, ప్రముఖ అంబేద్కర్ వాది ఉల్లోజు వెంకట్, వర్తమాన న్యాయవాది ఇందిరా ప్రియదర్శిని,తదితరులు పాల్గొన హైదరాబాదు నుండి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు టెలిఫోన్లో కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి అల్లి కనకమ్మ మరణం పట్ల సంతాపాన్ని తెలియజేశారు.

# బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు

జ్యోతి ప్రభంజనం,మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 01: బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బస్తీ దవాఖాన కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. పలుమార్లు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ కొన్ని సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని వారు తెలిపారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజద్ అలీఖాన్, సంయుక్త కార్యదర్శి రౌతు నర్సింహ్మా కలిసి తార్నాకలోని ఎమ్మెల్సీ కోదండరాం నివాసంలో వినతిపత్రం అందజేశారు. సపోర్టింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరించాలని వారు కోరారు.ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రతి నెలా ఒకటో



తేదీన వేతనాలు అందడం లేదని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేతనాల నుంచి మినహాయిస్తున్న ప్రావిడెంట్ ఫండ్ మొత్తాన్ని సకాలంలో ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్ ఆఫీసర్లను నోటిఫికేషన్ల ద్వారా వెయిటేజ్ మార్కులతో శాశ్వత ఉద్యోగాల్లో భర్తీ చేస్తున్న విధంగానే సపోర్టింగ్ స్టాఫ్‌కు కూడా పూర్తి వయోపరిమితి సడలింపు కల్పించి వైద్య ఆరోగ్యశాఖలోని శాశ్వత ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.అలాగే కాంట్రాక్ట్ విధానంలో నియమితులైన సపోర్టింగ్ స్టాఫ్‌ను అదే విధానంలో కొనసాగించాలని, సపోర్టింగ్ స్టాఫ్‌కు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కోదండరాం దృష్టికి తీసుకెళ్లారు.సపోర్టింగ్ స్టాఫ్ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఖమ్మం జిల్లా బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ ప్రతినిధులు కంభంపాటి విజయ్, శ్రీహరి ఎమ్మెల్సీకి వివరించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ముందు బీజేపీ శ్రేణులు అర్ధనగ్న ప్రదర్శన

### విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణుల అర్ధనగ్న నిరసన
### రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి..దోనూరువీరారెడ్డి

జ్యోతి ప్రభంజనం,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 01:రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ



ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి, అనంతరం భారీ ర్యాలీగా విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం, సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరువీరారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ప్రస్తుతం రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. కేవలం ఆరు, ఏడు గంటల విద్యుత్ సరఫరాతో పంటలు చేతికొచ్చే సమయంలో పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం వద్ద సుమారు మూడు గంటల పాటు నిరసన కొనసాగించారు. కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ వచ్చే వరకు కదిలేది లేదని బీజేపీ శ్రేణులు అక్కడే బైఠాయించారు. కొద్దిసేపు అర్ధనగ్న ప్రదర్శన కూడా నిర్వహించి నిరసన తెలిపారు.ఈ క్రమంలో విద్యుత్ శాఖ ఏఈడీ బీజేపీ నాయకులతో ఫోన్‌లో మాట్లాడి, రేపటి నుంచి రైతులకు 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకుంటామని, అందుకు తనదే బాధ్యత అని హామీ ఇచ్చారు. దీంతో బీజేపీ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు వంగరి రఘు, భాస్కర నరసింహ గౌడ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి, ఆత్కూరి రాములు,తంగేళ్ల సత్తయ్య,మాజీ సర్పంచ్,గడ్డం స్వామి,మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శి కోడూరు బీరయ్య, జక్కర్తి నరసింహ, యువమోర్చా మండల అధ్యక్షుడు గిరిబాబు గౌడ్,గూడూరు ఇంద్రసేనారెడ్డి,బద్దం యాదయ్య గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు.. అన్నదాతల వెతలు

### నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి
### మండల బిజెపి అధ్యక్షులు నక్క శివకృష్ణ యాదవ్

గార్ల కొద్దో, గొప్ప వేసిన పంటలను రక్షించుకునేందుకు, కర్షకుల, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని మండల బిజెపి అధ్యక్షులు నక్క శివకృష్ణ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పట్టణ శివారు విద్యుత్ ఉపకేంద్రం వద్ద విద్యుత్ కోతలు బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేయాలని ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతలు పెట్టి సకాలంలో విద్యుత్ అంధక రైతులు ఇబ్బందులు పడుతున్నారని నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక మోటర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు, నిత్యం విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వ హామీ ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు? ఎల్ నినో ప్రభావంతో ఇప్పటికే అన్నదాతలు కష్టాల్లో ఉన్నారని, ఆ కొద్దిగా వేసిన పంటలకైన విద్యుత్తు నిరంతరాయం సరఫరా చేయాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం విశ్లేషణతో వివరించామన్నారు. రైతులకు త్రీఫేస్ విద్యుత్తును పంపిణీ



చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్, ప్రధాన కార్యదర్శి గోన సాయి కృష్ణ జిల్లా నాయకులు తుమ్మల శీను సోను అజ్మీర రాము సెల్ మెకానిక్ దేవ వెంగలి బుచ్చిబాబు, వాసు సత్యనారాయణ వీరస్వామి వీర నాయక్ గణేష్ నాయక్ కత్తి రాజేష్ తోడేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**